# తెల్లగులాబీ

విశాఖ



లాల్‌బాగ్‌లోని ప్రకృతి సౌందర్యాన్ని తిలకిస్తున్న జానకి శీతాకాలపు చలిగాలి శరీరానికి చల్లగా సోకగానే భుజాలమీదున్న కాశ్మీరీ కుట్టు పని చేసిన శాలువని నిండుగా కప్పుకుంది గ్లాస్‌హవుస్‌నీ, వికసితపుష్పాలనీ, అరవిచ్చుతున్న గులాబీలనీ, ఈదర గాలిలో గర్వంతో ఠీవితో నిలుచుని తలయెత్తుకున్న జీనియాలనీ చూస్తూ పులకాంకితయై నిలుచుంది. ఆ ప్రకృతి సౌందర్యం, ఆ ప్రశాంతం, ఆ ఏకాంతం ఆమెకెంతో సుఖాన్నిచ్చాయి తెల్లగులాబీల ముందర నిలుచుని తదేకంగా చూడసాగింది తెల్లగులాబీ ఆమెకి అత్యంత ప్రియమైన పుష్పం

"జానకీ మీకీ తెల్లగులాబీలంటె ఎందుకింత మక్కువ?" చెవిలో స్పష్టంగా విన్పించిందా ప్రశ్న. కానీ ఆ ప్రశ్నవేసినది ఇప్పుడుకాదు అడిగిన వ్యక్తి దేశంలోనే లేరు పదిహేడు సంవత్సరాల క్రితం జానకి యవ్వనంతో మిసమిసలాడుతూ తుళ్ళుతూ తిరుగుతూండే దినాలవి తండ్రిని ఒప్పించి ఫిజిక్సు రిసెర్చిలో చేరింది ఎమ్మెస్సీ చాలన్న తండ్రితో వాదించి డాక్టరేటుకి చేరింది క్రిస్టలోగ్రఫీలో డాక్టరేటుకోసరం రిసెర్చి చేస్తున్న రోజుల్లో రిసెర్చి అసిస్టెంటు డాక్టరు చంద్రశేఖరం మాటలవి. ఇన్నేళ్ళయినా అవి యింకా చెవుల్లో మారు మ్రోగుతూనే వున్నాయి

"అమ్మా!" అన్న పిలుపువిని ఆలోచనా ప్రపంచం నుంచి మేల్కొంది ఎవరో పసిపాప. ముద్దులు మూటగడుతూ వుంది. తల్లితో బాటు నడవనేరక

[illegible] జాబుకి ఏటుమాట రాలేదు. తన ఆశలన్నీ అడియాసలయ్యాయి. ఇంతలోగా కుండ బద్దలు కొట్టినట్టు చెప్పకపోతే ఏనాటికైనా తన కోరిక నెరవేరుతుందేమోనన్న చిన్న ఆశ ఉండేది. ఎలాగో నిర్చుకుని "అయితే మీరు మళ్లీ ఎప్పుడు ఇండియాకి వస్తారు?" అంది మాట మార్చడానికి.

"ఛీ, డర్టీ ఇండియా. ఇక్కడ రిసెర్చికి

## తెల్లగులాబీ

సౌకర్యాలేం లేవు. నేను అమెరికాలోనే ఉండిపోవాలనే వెళ్లుతున్నాను" అన్నాడు తనకు తానై. మగవారి దగ్గర ఎప్పుడూ ఆడది వెళ్లకూడదా అని బుద్ధి చెప్పుకుంది జానకి. బస్సు వచ్చి ఎక్కి, ఎవరెవరి స్టాపింగుల్లో వారు దిగిపోయారు.

ఆతర్వాత శేఖరం ఫేర్‌వెల్ పార్టీలో నిర్లిప్తంగా కూర్చుండి పోయింది. శేఖరం వెళ్ళేరోజున అందరితోబాటు విమానాశ్రయానికి వెళ్ళకూడదనుకుంటూనే తాను వెళ్ళింది. శేఖరం వెళ్ళిపోతూంటే ఆ విమానం గాలిలోకి లేస్తూంటే కూడా తన హృదయాన్ని చంపేసింది అప్పటినుంచి ఈనాటి వరకూ జీవచ్ఛవంలాగానే ఉండింది. తన తండ్రికంతా తెలుసు. అందుకే వివాహం చేసుకోమని అడగలేదు. తానూ వివాహం సంగతి మర్చిపోయి




హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్
లింటాస్. ఎస్. 58-140 TL

తిరస్కరిస్తూనే ఉండింది. ప్రస్తుతం రీడరుగా ఉంది. జానకి దగ్గిర ఇప్పుడు అయిదుగురు స్టూడెంట్సు. వాళ్ళందరికీ జానకంటె గౌరవం. వాళ్ళ డిగ్రీలకోసరం వాళ్ళ భవిష్యత్తుకోసరం ఆమెనే నమ్ముకున్నారు.

చటుక్కున చీకటిగా అయ్యేసరికి ఆలోచనా ప్రవంతికి అడ్డుపడింది. చంద్రశేఖరం ఏవో స్లైడులు చూపిస్తున్నాడు. ఇంకో ఆలోచన రానీయక లెక్చరు శ్రద్ధగా వింది చివరన ప్రశ్నలు వేయవచ్చుని చెప్పి అందర్నీ కలయ జూసిన శేఖరం చూపులు తనమీదనే నిలిచినట్లన్పించింది, జానకికి. మళ్ళీ తనని తానేతిట్టుకుంది. ఆకాలంలో ఇలాగే శేఖరాన్ని అపార్థం చేసుకుంది. అతని చూపులు తనమీదనే ఉన్నాయనుకుంది. కానీ జానకిగా కాక కేవలం ఒక స్టూడెంటుగానే చూసేవాడేమో.

హాలంతా చప్పట్లతో నిండిపోయింది మెల్లగా లేచి కమలతో బాటు తాను బయటికి వచ్చింది కారిడార్‌లో నడుస్తూంటే విన్పించింది అదే కంఠం. అదే పిలుపు.

"డాక్టర్ జానకీ" వెనక్కి తిరిగింది.

"డాక్టర్ జానకీ. ఒక్కనిముషం ఆగండి" అంటూ వచ్చిన చంద్రశేఖరంకి కమలని పరిచయం చేసింది. ముగ్గురూ కమల యింటికి వెళ్ళారు. ముగ్గురూ క్వార్టర్సు చేరగానే తోటలో తెల్లగులాబీల దగ్గర కుర్చీలు వేసి టీ చెయ్యడానికి లోపలికి వెళ్ళింది కమల.

మౌనాన్ని ఛేదిస్తూ అన్నాడు శేఖరం.

"జానకీ. మీ తలలో తెల్లగులాబీ, మీ గులాబీ రంగు చీరా నాకు మొదటే కన్పించాయి. కానీ మిమ్మల్ని చూడ్డానికి ధైర్యం లేకపోయింది. లెక్చరు పూర్తయ్యాక చూశాను మీరు పదిహేడు సంవత్సరాల్ క్రితం ఎలాగుండేవారో అలాగే వున్నారు. మీకీ తెల్లగులాబీలంటె ఎందుకింత మక్కువ జానకీ" అన్నాడు. అవే మాటలు. పదిహేడు సంవత్సరాల తర్వాత మళ్ళీ వింటోంది. ఆశ్చర్యం, పూర్వం వాటికున్న ప్రభావమే ఈనాడూ ఉన్నాయి.

"ఇప్పు డర్థమవుతోంది జానకీ నేనెంత విలువైన వాటిని పారవేసుకున్నానో. ఆ యవ్వనంలో విచక్షణాజ్ఞానంలేక ఏవో నిర్ణయాలు చేసుకున్నాను. కానీ.. నేను ఎంత పొరబడ్డానో ఇప్పుడు గానీ అర్థమవలేదు. అక్కడికి వెళ్ళిన క్రొత్తలో పని బాగా ఉండేది. కానీ రోజులు గడవను గడవను ఈ కృషి ఎవరికోసరం ఇదంతా ఎందుకు చేయడం అన్పించింది. అపార్ట్‌మెంటులో అన్ని సౌకర్యాలూ ఉన్నాయి కానీ వాడేవారులేరే! ఏదో పోగొట్టుకున్నట్లు పరితపించేవాడిని. సహధర్మచారిణి లేని లోటు కొట్టొచ్చినట్లుండేది. మన దేశానికి వచ్చేద్దామని నిర్ణయించుకున్నాను బొంబాయిలో దిగగానే నాకు మన డిపార్టుమెంటు శంకర్ కన్పడ్డాడు. మీకు గుర్తుందికదూ! 'ఎప్పుడూ క్రిస్టల్స్ అని ఏడవకపోతే ఈ ప్రపంచంలోఉండే వింతలు అనుభవించకూడదు!' అనేవాడు వాడిప్పుడు ట్రాంబేలో అటామిక్ ఎనర్జీ కమీషన్‌లో పని చేస్తున్నాడు. వాడే మీ సంగతి చెప్పాడు. మిస్ జానకి రీడరుగా మన యూనివర్శిటీలోనే ఉన్నారని మిస్ జానకి అని వినగానే ప్రాణం వచ్చింది" అని చెప్పుకుపోతున్న చంద్రశేఖరం మాటలు వినగానే జానకి హృదయం పరవశించింది. గుండె వేగంగా కొట్టుకోసాగింది. అయితే తాను పొరబడలేదన్నమాట. కానీ అంతలోనే శేఖరం "నేను మిమ్మల్ని వివాహం చేసుకోవడం శుద్ధ మూర్ఖత్వం" అన్నమాటలు జ్ఞాపకానికి వచ్చాయి.

"ఈ గులాబీ రంగుచీర మీకెంతో బాగుంది జానకీ. అన్నాను మీకు గుర్తుందా. నేను వెళ్ళిన చోటల్లా ఈ గులాబీరంగు చీరతో వాలుజడలో ఒక ప్రక్కగా తురిమిన తెల్ల గులాబీతో నన్ను వెంటాడారు జానకీ. ఎక్కడున్నా మనశ్శాంతి ఉండేదికాదు. ఆఖరికి తెగించి తిరిగి వచ్చేద్దామనుకున్నాను. కానీ మీరు వివాహితులై ఉంటే నేను తిరిగిరావడం అంత పిచ్చిపని ఉండదు అనుకుని అలా అలా నా పని పూర్తి చేసుకుని దేశాలన్నీ చూసే వచ్చాను. కానీ మీరింకా ఈ గులాబీరంగు చీరని జాగ్రత్తగా ఉంచుకోవడం తెల్ల గులాబీ పెట్టుకోవడం చూడగానే వెర్రి ధైర్యం వచ్చి మీకు చెప్తున్నాను. నాకు అబద్ధంచెప్పే అలవాటులేదు. మీరుతప్ప నాకంటి కింకెవరూ నచ్చలేదు. ఇంగ్లీషులో అన్నట్లు బెటర్ లేట్ దాన్ నెవర్. జానకీ ఎప్పుడూ ఏదీ ఆలస్యంకాదు. ఇంతవరకూ చేసిన ఆలస్యం చాలు. ఇంకా ఆలస్యం కూడదు అని ఇప్పుడే మిమ్మల్ని అడుగుతున్నాను. మీ అభ్యంతరం లేకపోతే మిమ్మల్ని వివాహం చేసుకోవాలనిఉంది. ఏదో తల్చుకున్నది మొహమాట పడకుండా చెప్పడమే నా అలవాటు" అని ముగించిన శేఖరాన్నిచూసి జాలిపడింది జానకి. ఇవేమాటలు పదిహేడు సంవత్సరాల్ క్రితం అని ఉంటే!! తనని కూడా విదేశానికి తీసికెళ్ళి ఉంటే!! జంటగా విహరించిఉందురు కదా! అనుకున్నవన్నీ జరిగేటట్లుంటే విధిని మనుష్యులు గుర్తించుకుంటారా?

"మాట్లాడకూడదా జానకీ?" అని శేఖరం అడిగిన తర్వాత జానకి మెల్లగా తొణకకుండా స్పష్టంగా చెప్పింది.



# తెల్లగులాబీ

"చంద్రశేఖరంగారూ! మీరు ఈ మాటలనే పారిన్ వెళ్లేముందు అని ఉంటే ఈ జానకెంతో సంతోషించేది. కానీ ఇప్పటి జానకికి ఇవి అంత రుచించవు. ప్రస్తుతం నేను సలభయ్యోపడిని త్రొక్కబోతున్నాను. ముసలితనం దగ్గర పడుతూంటే నా కిప్పుడు వివాహం ఏమిటి చెప్పండి మీరు మగవారు మీకు యాభై వయస్సు అయినా సరే పెళ్ళికొడుకులే అందులోనూ మీలాంటి క్వాలిఫికేషన్సు ఉన్నవారయితే కోకొల్లలు పిల్ల నివ్వడానికి వస్తారు.

"ఇక నా సంగతా! యవ్వనం అన్నది ఒక ఒన్వే ట్రాఫిక్కులాంటిది ఒకే దిక్కుతో పయనించగలమేగానీ తిరిగి వెళ్ళాలనుకున్నా వెళ్ళనేరం. నా యవ్వనం గడిచిపోయింది. నేనూ మీ కర్పించిన హృదయాన్ని వేరెవ్వరికీ ఇవ్వనేరక వివాహం మాట తలపెట్టలేదు నిజమే! తెల్ల గులాబీ చూడ్డానికి అందంగా ఉంటుంది. ముదిరితే రేకలు విడి క్రింద పడతాయి. అందువల్లే ఇప్పుడు నేను కెరీర్నే ఒక ధ్యేయంగా పెట్టుకున్నాను. నన్ను నమ్ముకున్న నా స్టూడెంట్సున్నారు వారి డిగ్రీలే వారి భవిష్యత్తుకి మొదటిమెట్టు ఆనాడు మీ రే ఉద్దేశాలతో వివాహం వద్దనుకున్నారో అవే నా స్టూడెంట్సుకీ ఉంటాయి. కష్టపడి పని చేస్తున్న నా స్టూడెంట్సుకి అన్యాయం చెయ్యనేరను ప్రస్తుతం మన ఫిజిక్సు డిపార్టుమెంటులో అందరూ థియొరిటికల్ వారే ఉన్నారు నేను ఇప్పుడు రాజీనామా చేసినా క్రొత్తవారికోసం అడ్వర్టయిజు చేసి వారు చేరేలోగా జాప్యం అవుతుంది. ఆగస్టులో థీసీస్ ఇవ్వాల్సినవారు కష్టపడతారు. వివాహం ఇంక నా జీవితంలో లేదు. ఇప్పుడు వేళ మించిపోయింది ఆలస్యం అమృతం విషం" అంది

చంద్రశేఖరం దెబ్బతిన్నట్లు చూసాడు.

"పెళ్లి చేసుకున్నంతమాత్రాన రాజీనామా ఏందు కివ్వాలి?" అన్నాడు.

"మీకూ ఆ వూరే అయితేగానీ ఇద్దరం పని చేయనేరం. మీకు తగ్గ పోష్టు మన వూర్లోలేదు. మీరో వూరులో నేనో వూరులో ఉద్యోగాలు చేయడానికి మనం వివాహం చేసుకోవడం ఎందుకు? పెళ్ళికానంతవరకే మగవారు ఆడవాళ్ళు చదవాలి, రిసెర్చి చేయాలి అని ప్రగల్భాలు పల్కుతారు పెళ్ళయ్యాక మగవారా మగవారే భర్త అవగానే భార్య అతనికి అడుగు లొత్తాలని తలుస్తారు అందుకే ఆడవారికీ కెరీర్కీ వివాహానికీ కుదరదు సంసారం హో జంజాటం" అంది జానకి

తన మాటల్ని తనకే వప్పగించిన జానకికేసి చూసాడు శేఖరం

"మీ నిర్ణయం మారదా!" అన్నాడు.

"నాకు అబద్ధాలుచెప్పే అలవాటులేదు. కమలి టీ తీసుకొస్తుందేమో చూసివస్తాను" అని లేచి వెనుతిరిగి తన కన్నీళ్ళు శేఖరం చూడకుండా ఒత్తుకుంది ఆమె తలలోని తెల్ల గులాబీ శేఖరాన్ని చూసి పరిహాసం చేసింది గట్టిగా వీచిన గాలికి తెల్ల గులాబీలలో కొన్ని రేకల్ని విదల్చాయి. ★

"మాచ్ లెస్"

రత్నములు (సింథెటిక్)

దాదాపు వజ్రములతో పోటి చేయగలవి

శాస్త్రీయముగ కోయబడి, ఉత్కృష్టముగా పాలిష్ చేయబడినవి—సూక్ష్మముగా పరీక్షించి, ప్రత్యేకించి రత్నప్రకాశము వుండునట్లు రసాయనపద్ధతితో తయారు చేయబడినవి. అన్ని సైజులలో లభించును.

M. V. SARMA,
COROMANDEL MERCANTILE CORPORATION,
337, Thambu Chetty Street, MADRAS-1.
Phone · 23270. P. B 236.



పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ,మీ సరియైన చర్యము గురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన మీకు ఇష్టముగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళవివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసిపంపండి. జ్యోతిషశాస్త్రములోని రహస్య గణితము మూలముగామేము గుణించి, మీరు కార్డు వ్రాసినతేదీ లగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము,ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు,మార్పులు,ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొ॥గువానిని గురించి స్పష్టముగా మాసవారిగా వ్రాసి రు.1.25న. పై. లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. ఛార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహములేవైనా ఉన్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు మా సూచీపైనపంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా లేనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించండి. ఆర్డరు ఇంగ్లీషులో వ్రాయండి.

PT. DEV DUTT SHASTRI, RAJ JYOTHISHI (A.W P)
P. B. 86, JULLUNDUR CITY.

అన్ని విధములా దివ్యమైనది

లోము



మీ శిరోజములను నలుపు చేయును. పోషించును మరియు సొగసుగా పెంచును యౌవనవంతముగా మెరయుచూ వట్టువలె మృదువుగా వుంచును

TEL

మా స్టాకిస్టులు:
మెసర్స్ జె. బలరాయ్ అండ్ కంపెనీ, 260, తంబాబజార్, మదరాసు